తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
శనివారం
01 మార్చి 2025
పేజీలు : 8

## వృత్తి నైపుణ్య శిక్షణతో

# ఉపాధి అవకాశాలు

### కలెక్టర్ జితేష్ వి పాటిల్



**పాల్వంచ, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** వృత్తి నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ జితేష్ వి పాటిల్ పేర్కొన్నారు. శుక్రవారం పాల్వంచలోని నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పూర్తి చేసుకున్న ఐటిఐ విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శిక్షణ కేంద్రంలోని అన్ని తరగతి గదులను పరిశీలించి శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ ఎలా ఉంది, ఏ కోర్స్ శిక్షణ తీసుకుంటున్నారు అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కేంద్రంలో ఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వృత్తి విద్యలో శిక్షణ పొందిన విద్యార్థులు పరిశ్రమల స్థాపన ద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదగొచ్చని ఆయన అన్నారు. పదవ తరగతి తర్వాత ఐదు సంవత్సరాల పాటు విద్యను కొనసాగించేందుకు అవసరమైన ఆర్థిక వనరులు అందరికీ అందుబాటులో ఉండకపోవచ్చు అని, అలాంటి వారికి తక్షణ ఉపాధి కల్పించే వృత్తి విద్యా కోర్సులు ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉద్యోగ అవకాశాలను పొందవచ్చు అని తద్వారా ఇది వారి ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందన్నారు.

ప్రపంచంలో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా సాంకేతిక సిబ్బంది డిమాండ్ బాగా ఉందని, విద్యార్థులు వృత్తి విద్య కోర్సులు మరియు శిక్షణ పూర్తి చేయడం ద్వారా మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చు అని కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి అయిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా ధృవపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్, శిక్షణ కేంద్ర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# కష్టపడి పనిచేస్తే లక్ష్యాన్ని చేరుకోగలం

- ఫిబ్రవరి నెలలో 111 శాతం ఉత్పత్తి సాధించిన మణుగూరు ఏరియా
- ఫిబ్రవరి నెలలో 11 లక్షల 16 వేల 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి
- వార్షిక లక్ష్యాన్ని చేరుకునేలా ఉద్యోగులు పని చేయాలి - శ్యామ్ సుందర్
- మార్చి నెలల్లో ఇదే స్ఫూర్తి తో కష్టపడి పనిచేస్తే లక్ష్యాన్ని చేరుకోవచ్చు

**మణుగూరు, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేస్తే లక్ష్యాన్ని చేరుకోగలమని ఇంచార్జ్ మేనేజర్ శ్యాంసుందర్ పేర్కొన్నారు. శనివారం జిఎం కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ఈ ఏడాది అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడంలో కొంత వెనుకబడే అవకాశం ఉంది కానీ జనవరి, ఫిబ్రవరి నెలలో ఆశించినంత బొగ్గు ఉత్పత్తి వెలికి తీయలేదు టార్గెట్ కి ఒక నెల మాత్రమే ఉన్నందున ఎక్కువ కష్టపడి లక్ష్యాన్ని చేరుకునేలా కృషి చేయాలన్నారు. ఫిబ్రవరి నెలలో మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 11 లక్షల 16 వేల 500 టన్నులకు గాను 12 లక్షల 38 వేల 043 టన్నుల బొగ్గు ఉత్పత్తి అనగా 111 శాతం ఉత్పత్తి సాధించింది. ఏప్రిల్ నుండి ఫిబ్రవరి వరకు ప్రోగ్రెస్సివ్ బొగ్గు ఉత్పత్తి 115 లక్షల 92 వేల టన్నుల లక్ష్యానికి గాను

మిగతా8లో

## స్నానానికి వెళ్లి ఇద్దరు పిల్లలు మృతి



### స్నానం చేస్తూ సాగర్ బ్యాక్ వాటర్ (దింది) వాగులో పడి

### ఈత రాకపోవడంతో ఇద్దరు పిల్లలు మృతి

**చందంపేట ఫిబ్రవరి 28 జనంసాక్షి:** స్నానం చేస్తూ సాగర్ బ్యాక్ వాటర్ దింది వాగులో పడి ఇద్దరు చిన్నారులు మృతి చెందిన ఘటన చందంపేట మండలం తెల్దావర్ పల్లి గ్రామం సమీపంలోని నక్కలగండి ప్రాజెక్ట్ వద్ద శుక్రవారం సాయంత్రం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నక్కలగండి తండా కి చెందిన కాట్రావత్ రూప్ల,సరోజ దంపతులకి ముగ్గురు కుమారులు. తల్లి సరోజ శుక్రవారం రోజున మధ్యాహ్నం బట్టలు ఉతకడానికని తండా పక్కననె వున్న నక్కలగండి ప్రాజెక్ట్ సాగర్ బ్యాక్ వాటర్ దింది వాగుకి వెళ్లగా తనతో పాటు పెద్ద కుమారులు ఇద్దరు వెళ్లి స్నానం చేయడానికి నీటిలోకి దిగగ ఈత రాకపోవడంతొ చిన్నారులు ఇద్దరు నీట మునిగారని, ఆవిషయం గమనించిన తల్లి ఎంత వెతికిన కనిపించకపోవడం తొ కుటుంబ సభ్యులను పిలవగా వారు నీటిలో వెతికితే ఇద్దరు చనిపోయి దొరకారని తెలియజేశారు. మృతి చెందిన చిన్నారులు ఇద్దరు మల్లేపల్లి లోని హాస్టల్ లో చదువుకుంటుండగా శివరాత్రి పండగ ఉండటం తొ ఇంటికి వొచ్చారని పెద్ద కుమారుడు జగదీష్ వయస్సు 12సం,,6వ తరగతి, చిన్న కుమారుడు బిట్టు వయస్సు10సం,, 5వ తరగతి చదువుతున్నారని తెలియ జేసారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు పిల్లలు చనిపోవడం వల్ల ఆ కుటుంబం భాద వర్ణనాణితం గా ఉంది, యి సంఘటనతొ తండా మొత్తం శోక సంద్రంగా మారింది.

## మెగా లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి

### సీనియర్ సివిల్ జడ్జి కం మండల లిగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ఎస్ ఉషశ్రీ, ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ శిరీష



**రామన్నపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** సత్వర న్యాయం రాజీ మార్గమే రాజమార్గం అనే పిలుపుతో నిర్వహించే లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ ఉషశ్రీ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శిరీష లు తెలిపారు. శుక్రవారం స్థానిక సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేరం చేసి సంవత్సరాల కొద్దీ కోర్టు ల చుట్టూ తిరగకుండా మెగా లోక్ అదాలత్ ద్వారా సమస్యలను ఇరు పార్టీలు పరిష్కరించుకోవాలని కోరారు. మార్చి 8 న జరిగే మెగా లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని ఎక్కువ కేసులను పరిష్కారం చేసే దిశగా పోలీసులు, ప్యానల్ లాయర్స్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్, న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థలు కేసుల రాజీ కోసం ప్రయత్నించి లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వలిగొండ ఎస్సై యుగంధర్, రామన్నపేట ఎస్సై మల్లయ్య, మోత్కూర్ ఎస్సై నాగరాజు, ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట రెడ్డి , దంతూరి సత్తయ్య, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ నోముల స్వామి తదితరులు పాల్గొన్నారు.



## రఘు కుటుంబాన్ని పరామర్శించిన, ఎంజెఎఫ్ జాతీయ అధ్యక్షుడు దాసు

**కోదాడ,జనంసాక్షి:**
సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పడిశాల రఘు ఇటీవల మృతి చెందడంతో.. శుక్రవారం రఘు నివాసానికి చేరుకొని రఘు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాదిగ జర్నలిస్టుల జాతీయ అధ్యక్షుడు దాసు మాట్లాడుతూ... కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టుల తరపున ముందుండి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టాడని అలాగే మాదిగ జర్నలిస్టులకు రాష్ట్ర నాయకుడిగా ఎన్నో సేవలందించారంటూ ఈ సందర్భంగా గుర్తు చేశారు. రఘు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. పడిశాల రఘు మృతి పట్ల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారని తెలిపారు. రఘు కుటుంబాన్ని పరామర్శించేందుకు మంద క్రిష్ణ మాదిగ కూడా సిద్ధంగా ఉన్నారని త్వరలోనే రఘు కుటుంబాన్ని పరామర్శిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగ జర్నలిస్టులు మరియు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు నాయకులందరూ రఘు కుటుంబానికి అండగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు కోట రాంబాబు, బంక వెంకట్ రత్నం, పిడమర్తి గాంధీ, జిల్లా నాయకులు బొంగారాల మట్టయ్య, తోటపల్లి నాగరాజు, రవీందర్ , నియోజకవర్గ నాయకులు చెరుకుపల్లి శ్రీకాంత్,సత్యరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ స్పెషాలిటీ మెగా వైద్య శిబిరం

- మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన
- ఒక్క రోజులోనే 524 మంది అవుట్ పేషెంట్ కు వైద్య సేవలు
- రక్త పరీక్షలతో పాటు ఉచితంగా ఔషదాల పంపిణీ





**మణుగూరు, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** పేదవారికి అందుబాటులో మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రజల వద్దకే ప్రభుత్వ వైద్యం అందిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి రాహుల్ అన్నారు. శుక్రవారం మణుగూరు మండలం పగిడేరు గ్రామపంచాయతీ నందు ఐటీడీఏ భద్రాచలం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ భద్రాద్రి కొత్తగూడెం వారి సంయుక్త ఆధ్వర్యంలో మల్టీ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి పగిడేరు, శాంతినగర్,బుగ్గ ఖమ్మంతోగు, గొల్ల కొత్తూరు, కొడిసెలకుంట తదితర గ్రామాల నుంచి జనం తరలి వచ్చారు. వైద్య శిబిరంలో సాధారణ వైద్య నిపుణులతో పాటు ఎముకలు,చెవి ముక్కు గొంతు, గైనకాలజీ, చిన్నపిల్లల వైద్యం, కంటి వైద్యం అందించడం జరిగింది. ఈ శిబిరానికి మొత్తం 524 ఓపి (ఔట్ పేషెంట్) వచ్చారు.అందులో గర్భిణీ స్త్రీలు 52, చాతి, ఎముకలు సంబంధించిన వారు 46 మంది చిన్నపిల్లలు 53, సాధారణ మెడిసిన్ 287 మంది, అత్యధికంగా 86 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అందులో 22 మందిని కంటి ఆపరేషన్లకు రిఫర్ చేశారు. స్కానింగ్, ఎక్స్ రే, రక్త పరీక్షలు, రక్త గ్రూపు ,సాధారణ పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా ఔషధాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి రాహుల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్,జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ బాలాజీ నాయక్, వైద్య నిపుణులు, వైద్యాధికారి నిషాంత్, నేత్ర వైద్యాధికారి సంజీవరావు, పాయం శ్రీను ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ మండల టియూడబ్ల్యూజె (ఐజెయూ) నూతన కమిటీ ఎన్నిక



**మోత్కూర్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
మోత్కూర్ మండల కేంద్రంలో టి యూ డబ్ల్యూ జె ( ఐ జె యూ) నూతన కమిటీని శుక్రవారం స్థానిక గ్రంధాలయంలో యూనియన్ జిల్లా మాజీ కార్యదర్శి ,జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు వెల్మినేటి జహంగీర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా ధబ్బేటి సోంబాబు,అధ్యక్షులుగా ఆకవరం శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి గా మాశెట్టి వెంకన్న,ఉపాధ్యక్షులుగా గంట శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శి గా బుంగపట్ల యాకయ్య,కోశాధికారి గా గుండు ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ని యూనియన్ నాయకులు శాలువలతో ఘనంగా సన్మానించారు. నూతన అధ్యక్షుడు ఆకవరం శ్రీనివాసులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తానని,జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సీనియర్ సభ్యులు ,గౌరవ సలహాదారులు కాయితాల నర్సిరెడ్డి, ఎస్ ఎన్ చారి,మండల కమిటీ ప్రతినిధులు ఎం డి షాకీర్,చేపూరి అనిల్ ,కాపర్తి సైమన్,ధబ్బేటి రమేష్,గాదేనబోయిన నాగరాజు,వారాల నరేష్,పోచం కన్నయ్య,నర్రె సురేష్,ముషం శ్రీను,బుంగపట్ల యాకయ్య, గోవర్ధన్ రెడ్డి,సూరారం నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ తహసిల్దార్ కార్యాలయంని, సివిల్ సప్లై గోదాముల ఆకస్మిక తనిఖీ

భువనగిరి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్‌డిఒ) కృష్ణా రెడ్డి



**మోత్కూర్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
భువనగిరి రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్‌డిఒ) కృష్ణా రెడ్డి శుక్రవారం మోత్కూర్ తహసిల్దార్ కార్యాలయంని,సివిల్ సప్లై గోదాంను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో భూమి రికార్డుల నిర్వహణ, పటాలు, పట్టాదారు పాసుపుస్తకాలు, ఫైలుల స్థితి, ప్రజలకు అందుతున్న సేవలు మొదలైన అంశాలను పరిశీలించారు. అధికారులు, సిబ్బందితో మాట్లాడి ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు, అభ్యంతరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఫైళ్లుక్లియర్‌చేయడంలో జాప్యం లేకుండా చూడాలని,ప్రజలకు సులభతర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తదనంతరం సివిల్ సప్లై గోదాంను సందర్శించిన ఆర్‌డిఒ, గోదాంలో ఉంచిన బియ్యం నిలువలు, సరఫరా,నాణ్యత,భద్రతా ప్రమాణాలు, తూకాల పరిశీలన, సరైన రికార్డు నిర్వహణ వంటి అంశాలను పరిశీలించారు. అనుమానాస్పదంగా ఉన్న నిల్వలపై విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అక్రమాలు జరిగినట్టయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.





## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహా అన్నదానం

ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వర రావు

**పినపాక, ఫిబ్రవరి 28(జనంసాక్షి):**
పినపాక మండలంలోని సీతంపేట గ్రామంలో మహా శివరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని శుక్రవారం శ్రీ రాజరాజేశ్వరాలయం లో బండారు బ్రదర్స్ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమం సామాజిక ఐక్యత కు చిహ్నమని, ప్రజలంతా సమతా భావంతో సహబంతి భోజనం చేయడం ఆరోగ్యకర సమాజానికి దర్పణమని సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కార్యక్రమానికి హాజరై అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ బండారు నరేందర్, ఆలయ కమిటీ సభ్యులు, పలు శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



### మతసామరస్యాన్ని చాటుకుంటున్న
## ముస్లిం సోదరులు

**నాగార్జునసాగర్,ఫిబ్రవరి 28(జనంసాక్షి):**
భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అన్న నా నుడిని నిజం చేస్తూ ముస్లిం సోదరులు మతసామరశ్యానికి ప్రతీకగా నిలిచారు . నంది కొండ మున్సిపాలిటీ పరిధిలోనిస్థానికంగా నివాసం ఉంటున్న జబ్బర్ వారి కుటుంబ సభ్యులు శుక్రవారం స్థానిక ఏరియా కమలా నెహ్రూఆసుపత్రి ప్రక్కన జమ్..జమ్ చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఎండలు మండి పోతూ ఉండటంతోఎండల్లో తిరిగి దాహంతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు, ఆసుపత్రికి వచ్చే రోగుల ఈ చలివేంద్రం దాహార్తిని తీరుస్తుంది జమ్ జమ్ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీరుస్తున్న వీరికి స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. గతంలో రంజాన్ మాసం సందర్భంగా ప్రతిరోజు మజ్జిగను అందివ్వడం జరిగిందని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని గత 10సంవత్సరాలుగా నిత్యం వేసవి కాలంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలందిస్తున్నామని, నందికొండ ప్రజలకే



కాకుండా ఆసుపత్రికి వచ్చే రోగులకు మజ్జిగ,మంచి నీటిని అందిస్తున్నామని అన్నారు. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.



# యాజమాన్యంతో రైస్ మిల్ యూనియన్ల చర్చలు

**హుజూర్ నగర్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
టి ఆర్ ఎస్ కే వి, ఐ ఎన్ టి యు సి, సిఐటియు అనుబంధ సంఘం రైస్ మిల్ డ్రైవర్లు, యూనియన్లు ఉమ్మడి గేట్ మీటింగ్ సమావేశం హుజూర్ నగర్ పట్టణంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీతాల అగ్రిమెంట్ సమయం ముగిసి, రెండు సంవత్సరాలు అయిన తర్వాత మూడుసార్లు నోటీసులు ఇచ్చిన, కార్మికుల శ్రమను, రైస్ మిల్లర్స్ యాజమాన్యం కాలయాపన చేస్తుంది. గేట్ మీటింగ్లో 3 యూనియన్ ల అధ్యక్షులు, కార్యదర్శులు, డ్రైవర్లు అందరూ కలసి జీతాలు, అలవేన్సులు గురించి చర్చించుకోవడం జరిగింది. ఇదేవిధంగా కొనసాగితే సమ్మె నోటీసు ఇవ్వడం జరుగుతుందని డ్రైవర్ల అందరూ నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నియోజవర్గ కార్మిక సంఘ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్, నియోజవర్గ కార్మిక సంఘం అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, మూడు యూనియన్ల అధ్యక్ష కార్యదర్శులు సలిగంటి జానయ్య, చలువాది సైదులు, చింతకాయల పర్వతాలు, ఇంటి తిరపయ్య, చొప్పెర ఎర్రయ్య, ఎం. వీరబాబు, అంజి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా



వేసవి సాగుకు రైతులకు సరిపడా ఏరియా అందుబాటులో ఉన్నదని రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారిని దంతాల దివ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఏపూరు నెమ్మికల్ గ్రామాలలోని పిఎసిఎస్ కేంద్రాలలో యూరియా పంపిణి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏపూరు కేంద్రానికి 1213 బ్యాగులు, నెమ్మికల్ కేంద్రానికి 560 బ్యాగులు వచ్చాయని రైతుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని మరిన్ని యూరియా బ్యాగులు తెప్పిస్తామని అన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**ఆత్మకూర్ ఎస్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ గునుగుంట్ల గురి లింగం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆన్లైన్ యాప్ లకు విద్యార్థులు దూరంగా ఉండాలని అన్నారు. ఫేస్బుక్ ట్విట్టర్ లాంటి ఆన్లైన్ వేదికలను దుర్వినియోగం చేస్తూ నేరాలకు పాల్పడే వారికి దూరంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కానిస్టేబుల్ కిత నరేష్, మహేందర్ మధుసూదన్ రెడ్డి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



# ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ చకిలం హేమచందర్, డిఐఈఓ భాను నాయక్






సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ఈ నెల 5వ తేదీ నుంచి జరగనున్న ఇంటర్ వార్షిక పరీక్షలను బోర్డు నిబంధనల మేరకు సజావుగా ఎలాంటి అవకతవకలు, అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రటరీ చకిలం హేమచందర్, సూర్యాపేట డిఐఇఓ భాను నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఇంటర్ పరీక్షల నిర్వహణ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. డిప్యూటీ సెక్రటరీ హేమచందర్ మాట్లాడుతూ ఎలాంటి పేపర్ లీకేజీ లాంటివి జరిగిన, ప్రశ్న పత్రాలు జారీ చేయడంలో పొరపాట్లు జరిగితే బోర్డు నిబంధన మేరకు కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భయంతో కాకుండా జాగ్రత్తగా, సజావుగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. అనంతరం డిఐఈఓ భాను నాయక్ మాట్లాడుతూ ఈ నెల 5 నుంచి జరగనున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు గాను సూర్యాపేట జిల్లా మొత్తంలో 32 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిలో 12 ప్రభుత్వ పరీక్ష కేంద్రాలున్నాయని, 20 ప్రైవేటు కళాశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా 16948 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. వీరిలో జనరల్ విభాగంలో మొదటి సంవత్సరంలో 6688 మంది, సెకండియర్ లో 6666 మంది, ఒకేషనల్ ఫస్ట్ ఇయర్ లో 1952, ఒకేషనల్ సెకండియర్ 1642 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను, రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, 32 మంది చీఫ్ సూపరింటెండెంట్స్, 32 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లతో పాటు 850 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. బోర్డు నిబంధనల మేరకు తొమ్మిది గంటల తర్వాత ఒక నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను పరీక్షకు అనుమతిం చబడదన్నారు. ఇది గుర్తించి విద్యార్థుల తల్లిదండ్రులు ఉదయం ఎనిమిది గంటల వరకే పిల్లలను పరీక్ష కేంద్రాల వద్దకు పంపించే విధంగా జాగ్రత్తపడాలని సూచించారు. పరీక్షలలో నిమగ్నమయ్యే అధికారులు, సిబ్బంది అందరూ తమ వంతు బాధ్యతగా ఎలాంటి అక్రమాలకు చోటు లేకుండా బోర్డు నిబంధనలు మేరకు పనిచేయాలన్నారు. లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. డిఇసి సభ్యులు జానపాటి కృష్ణయ్య, గుడిపాటి లక్ష్మయ్యలు మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ సమయంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. సూర్యాపేట పట్టణంలో 13 పరీక్షా కేంద్రాలు, కోదాడ పట్టణంలో 8, హుజూర్ నగర్ లో 2, తుంగతుర్తిలో 2, నెమ్మికల్ లో 1, మఠంపల్లిలో 1, నడిగూడెంలో 2, తిరుమలగిరిలో 2, నేరేడుచర్లలో 1, మొత్తం 32 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయని అన్నారు. సిఎస్, డివోలు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎలాంటి పొరపాట్లు జరిగిన పూర్తి బాధ్యత సంబంధిత అధికారులు వహించాల్సి వస్తుందని చెప్పారు. సూర్యాపేట ప్రాంతానికి చెందిన తెలంగాణ ఇంటర్ బోర్డు డిప్యూటీ సెక్రెటరీ చెకిలం హేమచందర్ ఇంటర్ పరీక్షల నిర్వహణ సమావేశానికి విచ్చేసిన సందర్భంగా ఆయనను డిఐఈఓ భాను నాయక్, డిఈసి సభ్యులు కృష్ణయ్య, లక్ష్మయ్య, ప్రిన్సిపల్ సంఘం అధ్యక్షులు యాదయ్య, ఆయా లెక్చరర్ల సంఘాలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు విడిఎస్ ప్రసాద్, ఎం. సైదులు, జానీ పాషా, శ్రీనివాస్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, గుంటి శ్రీనివాస్, ప్రణతి, గుణగంటి వెంకటేశ్వర్లు, కర్నాటి శ్రీనివాసులు, జి. నవీన్, సిహెచ్. కృష్ణ, శ్రీనివాస్, నరేందర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల కేంద్రాన్ని అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రంగా ప్రకటించాలి

### సిపిఐ జిల్లా నాయకులు రెబ్బసు రాములు

**రామన్నపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
రామన్నపేట మండల కేంద్రాన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలని సిపిఐ జిల్లా నాయకులు రెబ్బసు రాములు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం మరియు డిలిమిటేషన్ కమిటీ సమన్వయంతో కొత్తగా 2026 సంవత్సరంలో పార్లమెంట్ నియోజకవర్గాలు, కొత్త అసెంబ్లీ నియోజకవర్గాలు పునర్విభజన చేపట్టబోతుంది. అందుకు అనుకూలంగా భువనగిరి పార్లమెంటు పరిధిలో రామన్నపేట నియోజకవర్గాన్ని తిరిగి రామన్నపేట కేంద్రంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. రామన్నపేట నియోజకవర్గం నాడు అసెంబ్లీ ఏర్పాటులో 1952 లో ఈ నియోజకవర్గానికి ఆరు మండలాలతో కలిపి రామన్నపేట అందుబాటులో ఉంటుందని గమనించి ఇక్కడ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా రామన్నపేట, వలిగొండ, ఆత్మకూర్, మోత్కూర్, గుండాల, శాలిగౌరారం మండలంలోని ఉప్పులంచ, రామంజపురం నారపల్లి మండలంలోని అమ్మనబోలు, పల్లెపహాడ్, హంసలోని బాయిని కలిపి నియోజకవర్గంగా రామన్నపేట కేంద్రం నియోజకవర్గం ప్రకటించడం జరిగింది. 2008 సంవత్సరం వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగలే కానీ 2008 సంవత్సరంలో రామన్నపేట నియోజకవర్గం జనాభా శాతం తక్కువగా ఉన్నదని నియోజకవర్గాన్ని డిలిమిటేషన్ కమిటీ రద్దుచేసి చేసింది. రామన్నపేట నియోజకవర్గంలోని పలు మండలాలలోని ప్రజలు, ఆయా పార్టీలు సిపిఐ, సిపిఎం, టిడిపి, బిజెపి, టిఆర్ఎస్ నెల రోజుల పాటు ఆందోళన చేపట్టినప్పటికీ నాడు కాంగ్రెస్ ప్రభుత్వం , ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి పెడచెవిన పెట్టారని తెలిపారు. అప్పటినుండి ఈ మండలాలు వలిగొండ భువనగిరి కేంద్రానికి, ఆత్మకూరు, గుండాల ఆలేరు మండలానికి, మోత్కూరు తుంగతుర్తి కేంద్రానికి, రామన్నపేట ను నకిరేకల్ కేంద్రానికి ఆరు ముక్కలుగా విడదీశారని, ప్రస్తుతం ఇక్కడ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకే ఇప్పుడు జరిగే అసెంబ్లీ ప్రతిపాదనల భాగంగా 2025 నుండి 26 వరకు ఆయా రాష్ట్రాలలో ప్రతిపాదనలు జరుగుతున్న సందర్భంగా మన రాష్ట్రం నుండి కూడా రామన్నపేట నియోజకవర్గం కేంద్రంగా చౌటుప్పల్, నారాయణపురం, వలిగొండ, మోత్కూరు, ఆత్మకూరు, మండలాలను కలిపి రామన్నపేట పాత నియోజకవర్గ కేంద్రంగా కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్ కమిటీ ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు మండల కార్యదర్శి




ఊట్కూరు నరసింహ, సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, ఏఐటీయూసీ మండలం కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. భారత కమ్యూనిస్టు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో త్వరలో ఈ ప్రాంత ప్రజలను మరి వివిధ పార్టీల ప్రజా సంఘాల నాయకులను, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ జడ్పిటిసిలను ఈ ప్రాంత ప్రజల పక్షాన ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని త్వరలో రూపొందిస్తామని , అసెంబ్లీ నియోజకవర్గం రామన్నపేట అయ్యే అంతవరకు ఇప్పటినుండి 2026 వరకు ఉద్యమాలు చేపట్టి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని సిపిఐ మండల నాయకులు ప్రభుత్వాన్ని కోరుతూ ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం**

**ఉపాధ్యాయ వృత్తి దేశ నిర్మాణానికి తోడ్పడుతుంది**

**మనసా,వాచా, కర్మణా పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి**

**మండల విద్యాధికారి మాతృనాయక్, గెజిటెడ్ హెడ్ మాస్టర్ బేరీ రెబక**



**దేవరకొండ,ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**
ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, విద్యార్థులకు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని,ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని,శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని దేవరకొండ మండల విద్యాధికారి మాతృనాయక్, పాఠశాల ప్రిన్సిపల్ బేరీ రెబక అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (సోషల్) గా పని చేస్తున్న నకిరేకంటి పద్మజ పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది పదవి విరమణ పొందుతున్న నకిరేకంటి పద్మజ- చిత్తనూరు రంగయ్యను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాతృ నాయక్, పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ రెబక మాట్లాడుతూ నకిరేకంటి పద్మజ గత 36 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేస్తూ,ఎందరో విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి దేశ నిర్మాణానికి తోడ్పడుతుందని, ఉపాధ్యాయులు మొత్తం సమాజానికి బాధ్యత వహిస్తారని అన్నారు. బాల బాలికలను భావిభారతలుగా తీర్చిదిద్దే బృహత్తర బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా నకిరేకంటి పద్మజ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లిన సమయపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వహించాలని, ఉత్తమ విద్యా బోధనతోనే ఉపాధ్యాయులకు ప్రత్యేక గుర్తింపు పొందుతారని, పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగానికే పదవీ విరమణ.. సమాజ సేవకు కాదు

**ఘనంగా పాశం అశోక్ రెడ్డి సునిత పదవీ విరమణ సన్మాన మహోత్సవం**

**విద్యార్థుల జీవితాలను రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం**

**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :**
కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పాశం అశోక్ రెడ్డి సునీత పదవీ విరమణ సన్మాన మహోత్సవంలో కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, విద్యార్థులు, సహచార ఉపాధ్యాయ బృందం, నడుమ అంగరంగ వైభవంగా ఘనంగా జరిగింది. సన్మాన మహోత్సవ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ సుమారు 30 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పని చేస్తూ అందరి మన్నలు పొంది జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన పాశం అశోక్ రెడ్డి అంకిత భావంతో పనిచేస్తూ ఎంతో మంది విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దారు. వేలాది మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దడంలో ఆయన చూపిన చొరవను అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల వ్యక్తిగత ఎదుగుదల, అదేవిధంగా జీవితంలో ఉన్నతమైన నిర్ణయాలు తీసుకోవడంలో గొప్పగా మార్గనిర్దేశం చేస్తారని అన్నారు. ఉపాధ్యాయుల ప్రవర్తన, విలువలు, పనితీరుతో విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలు ఏర్పరచుకోవడంలో ప్రేరేపిస్తాయని వారు గుర్తు చేశారు. ఒక మంచి ఉపాధ్యాయుడు నిరంతరం నేర్చుకుంటాడని, జీవితాంతం విద్యకు విలువ ఇవ్వడానికి విద్యార్థులకు ఒక ఉదాహరణగా నిలుస్తారని అన్నారు. సన్మాన కార్యక్రమంలో విద్యుత్ శాఖ లైన్ మెన్ పాశం వేణుగోపాల్ రెడ్డి శోభ దంపతులు, పాశం అనన్య, పాశం సాహితి, కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# రజకులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలు చేయాలి

**ఉచిత విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలి**

**జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్**




**రామన్నపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం రజకులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కక్కిరేణి, ఎన్నారం, మునిపంపుల గ్రామాల్లో రజక సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో రజకులకు ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని ఆ హామీలను అన్నిటినీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 102 ప్రకారం ప్రభుత్వ ఆస్పత్రులు, కాలేజీలు,పోలీస్ బెటాలియన్లు, వివిధ దేవస్థానాల్లో రజక వృత్తిని కాంట్రాక్టర్లకు కాకుండా రజక సొసైటీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అత్యంత వెనుకబాటులో ఉన్న సేవావృత్తులైన ఇల్లు లేనటువంటి రజకులకు మొదటి ప్రాధాన్యతగా బీసీ ఏ కోటలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జీవో నెంబర్ 2 ప్రకారం అమలవుతున్న ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించినటువంటి విద్యుత్ బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థకు చెల్లించి ఉచిత విద్యుత్ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అవనిగంటి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ రమేష్ , పొన్న ఉప్పలయ్య, భువనగిరి శ్రీనివాస్, నాంపల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షులు కొండూరు శంకరయ్య, చేతి వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు వేముల సైదులు , దయాకర్ , వృత్తిదారులు అవనిగంటి రవి , రాములు, నడిగోటి పాండు, నడిగోటి రమేష్ , స్వామి ,గణేష్,నరేష్ ,సింగారం శ్రీనివాస్, నవీన్ , బాసాని స్వామి తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలి

**ఘనంగా బడుగుల చంద్రశేఖర్ యాదవ్ జన్మదిన వేడుకలు**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
ఐఎన్ టియుసి జిల్లా కోశాధికారి బడుగుల చంద్రశేఖర్ యాదవ్ జన్మదిన వేడుకలను శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.కొత్త బస్టాండ్ సమీపంలోని ఐఎన్ టియుసి కార్యాలయంలో ఐఎన్ టియుసి జిల్లా అధ్యక్షులు కాసాని పాపయ్య గౌడ్, రాపర్తి మహేష్ ఆధ్వర్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం బడుగుల చంద్ర శేఖర్ యాదవ్ ను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు మాట్లాడుతూ భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టియుసి జిల్లా సెక్రెటరీ ఎస్ కె గౌస్ పాషా, వైస్ ప్రెసిడెంట్ జంగం మహేష్, మజ్జుభాయ్, ఫోర్ వీలర్ వెహికల్స్ అధ్యక్షులు ప్రవీణ్, గోదాల సైదులు, కరుణాకర్ రెడ్డి, మహేష్, సైదులు, శివశంకర్, వెంకటేష్, ఫణి, అభిరామ్, నందు, మురళి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నేడు పిల్లాయిపల్లి గ్రామంలో బహిరంగ సభను జయప్రదం చేయండి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా**



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
మార్చి 1, 2 తేదీల్లో పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను, అదేవిధంగా 1వ తేదీన రాత్రి నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు పిల్లాయిపల్లి గ్రామంలో క్లాసులను, బహిరంగ సభను జయప్రదం చేయాలని కరపత్రల పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో పేరుకపోయినా సమస్యలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న సాగు, తాగునీరు, ప్రాజెక్టులు, కాలువలు, మూసీ జల కాలుష్యం, బీబీనగర్ లో ఉన్న ఎయిమ్స్ హాస్పిటల్ తో పాటు ఇతర ప్రభుత్వ హాస్పిటల్లో సౌకర్యాలు కల్పించాలని, భువనగిరి జిల్లా కేంద్రంలో డిగ్రీ, పిజీ, ఇంజనీరింగ్ కళాశాలలను ఏర్పాటు చేయాలని మార్చి నెల మొత్తం జిల్లా వ్యాప్తంగా పోరుబాట పేరుతో ఉద్యమాలు చేపట్టబోతున్నామని తెలియజేశారు.

ఈ ఉద్యమాల గురించి పిల్లాయిపల్లిలో నిర్వహిస్తున్న రాజకీయ క్లాసులలో చర్చిస్తామని అన్నారు. ఈ క్లాసులను మార్చి 1న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య , మార్చి 2వ తేదీన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్ బోధిస్తారని మార్చి 1వ తేదీన రాత్రి 7 గంటలకు పిల్లాయిపల్లి గ్రామపంచాయతీ వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ తో పాటు రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వం పాల్గొని ప్రసంగిస్తారని ఈ బహిరంగ సభలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం భువనగిరి డివిజన్ మాజీ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి భిక్షపతి, మండల కార్యదర్శివర్గ సభ్యురాలు అందెల జ్యోతి, గ్రామ సభ్యులు పగిళ్ల లావణ్య, పగిళ్ల గంగారెడ్డి, పగిళ్ల మల్లారెడ్డి, అశోక్, బాతుక భిక్షపతి, కాగు నర్సింహ, కంజర్ల అశోక్ గ్రామ ప్రజలు రంగయ్య, యాదయ్య, భూపాల్ రెడ్డి,బాబు, నర్సింహ, యాదయ్య,ఎల్లయ్య, సత్తయ్య , మల్లయ్య, కిష్టయ్య, నర్సమ్మ, బాలమ్మ, నాగమణి, మనోహర తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి సన్నిధిలో ఘనంగా మహా మృత్యుంజయ హోమం

**కోదాడ ,జనంసాక్షి:**
అనంతగిరి మండల కేంద్రంలోని గుట్టపై గల శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో అమావాస్య సందర్భంగా ప్రతి మాసము నిర్వహించే మహా మృత్యుంజయ హెూమమును శుక్రవారం నిర్వహించారు. సమస్త ప్రజల ఆయురారోగ్యాలు అప మృత్యు దోష నివారణర్థం హోమం నిర్వహించినట్లుగా ఆలయ నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, పందిరి వీరయ్య, గాదం శ్రీను, గరిడేపల్లి ఉపేందర్, నందాచార్యులు ,వెంకటేష్ శర్మ పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం వద్ద శుక్రవారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని అన్నారు.గత కొన్నేళ్లుగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరు సమాజ సేవలో భాగస్వాములు కావాలని అన్నారు.అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ యమా సంతోష్, యూత్ క్లబ్ ట్రెజరరీ మైలవరపు సతీష్, ఐపిసి విద్యాసాగర్, జడ్పీ శ్రీకాంత్, దాతలు కందగట్ల రామకృష్ణ, మిర్యాల శివకుమార్, చందా వెంకన్న, ఇమ్మడి నాగేశ్వరరావు, కందిబండ సూర్యనారాయణ, బెలిదే శ్రీను, రతన్ తదితరులు పాల్గొన్నారు.

## దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్నం భోజనాల తనిఖీ

**మోత్కూర్ మార్చి 01 జనంసాక్షి:**
యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని, పంట తీరు మండల పంచాయతీ అధికారి పైళ్ల జనార్దన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వెంకటేష్, ఫుడ్ కమిటీ సభ్యులు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



# రేపాల శ్రీను ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

**గుర్రంపోడు ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**
నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం మోసంగి కొత్తలాపురం నడ్డివారిగూడెం ఉమ్మడి గ్రామపంచాయతీ లో శ్రీ భక్త మార్కండేయ స్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్, రేపాల శ్రీనివాస్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు శ్రీ భక్త మార్కండేయ జాతర సందర్భంగా ఉమ్మడి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు కబడ్డీ అసోసియేషన్ నలగొండ జిల్లా సెక్రటరీ కర్తయ్య ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలలో 9 జట్లు పాల్గొనగా, మొదటి బహుమతి విజయనగరం జట్టు,50000, రూపాయలు,రెండో బహుమతి నల్లగొండ జట్టు,40000 రూపాయలు, లు మూడవ బహుమతి రంగారెడ్డి జట్టు,30000 రూపాయలు నాలుగవ బహుమతి చిత్తూరు జట్టు, 20000 రూపాయలు గెలుచుకున్నాయి. గెలుపొందిన జట్లకు బహుమతులు బహుమతిదాతలు అందజేశారు. కబడ్డీ టోర్నమెంట్ కు సహకరించిన దాతలు,గడ్డం హనుమాన్ రెడ్డి, బొల్లి గొర్ల వెంకటేశ్వర్లు, నడ్డి శంకర్, కస్తూరి నరేందర్, ముదిరాజ్ సంఘం సభ్యులు, పాకాల కోటేష్, పిల్లి శీను, పిల్లి రాంబాబు, పేర్ల చిరంజీవి, కాటసాని మధు, ఆడెపు కుమార్, గొర్ల కాపరుల సంఘం సభ్యులు మోసంగి, నిరసన మెట్ల బాలు, ఆవుల ఎంకన్న, పిల్లి రాంబాబు కేటీఆర్ యువసేన సభ్యులు, ఈ కార్యక్రమంలో గార్లపాటి శేఖర్, మందాది బిక్షం, ప్రవీణ్ కుమార్, శివ సందీప్ పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు పెన్సిళ్లు చాకుమర్లు పెన్నులు అందజేత

### పదవ తరగతి పరీక్షల్లో 10/10 జిపిఎస్ సాధించాలి

### విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ




**దేవరకొండ, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
విద్యతోపాటు సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందించుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. దేవరకొండ మండలంలోని ముదిగొండ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పరీక్ష ప్యాడ్లు పెన్నులు పెన్సిళ్లు లబ్బర్లు చాకుమర్లు లయన్ నల్లమాద నారాయణ రెడ్డి ఆర్థిక సహకారంతో శుక్రవారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభ్యున్నతి కోసం కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థిలో దాగున్న విజ్ఞానాన్ని వెలికి తీసి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వాస్కుల సత్యనారాయణ, నల్ల మాద నారాయణరెడ్డి డాక్టర్ పి జె సామ్సన్ లక్మారపు మల్లయ్య నారాయణ సింగ్ ప్రధానోపాధ్యాయులు మాత్రు నాయక్, ఉపాధ్యాయులు తౌరీర్య వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ ఆక్టీవిస్ట్స్ ఫోరమ్ నియోజకవర్గ అధ్యక్షులుగా శివ నాయక్



పాలకవీడు (జనంసాక్షి) సమాచార హక్కు చట్టం ఆక్టివిస్ట్స్ ఫోరమ్ సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు గా పాలకవీడు మండలం బెట్టే తండ గ్రామానికి చెందిన ధీరావత్ శివ నాయక్ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షులు రామక్రిష్ణ,ప్రధాన కార్యదర్శి జానకి రాములు సూచనల మేరకు శుక్రవారం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైయిన శివ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలుకు కృషి చేస్తానని, ఆర్టీఐ పై అవగాహన కార్యక్రమాలు చేపడతానని, సొసైటీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సహ చట్టం విషయంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. సహ చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమన్నారు. తన పైన ఉన్న నమ్మకంతో తనకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మరియు జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చెక్కు అందజేత

**హుజూర్ నగర్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
హుజూర్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సంఘ చైర్మన్ జక్కల నరేందర్ యాదవ్, దీర్ఘకాలిక రుణము (గేదెల రుణం) పొందినటువంటి మోదాల ప్రసాద్ కి 5 లక్షల రూపాయల చెక్కు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ చైర్మన్ జక్కుల నరేందర్ మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు రుణాలు ఇచ్చే విషయంలో, ఎరువుల విషయంలో ఎప్పుడు రైతులకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కంచర్ల మధుసూదన్ రెడ్డి , ఇందిరాల లక్ష్మీ పాపయ్య, దేవరం మల్లీశ్వరి, దుగ్గి బ్రహ్మం , మీసాల శ్యాంసుందర్ , భూక్యా లచ్చిరాం నాయక్, రాయల వెంకటేశ్వర్లు, సంఘ సభ్యులు, సంఘ కార్యదర్శి పులిచింతల నరేందర్ రెడ్డి, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



# క్రిష్ణవేణిలో ఘనంగా నేషనల్ సైన్స్ డే వేడుకలు




**రామన్నపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో నేషనల్ సైన్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు విజ్ఞాన, శాస్త్ర, సాంకేతిక, పర్యావరణ, భౌగోళిక, వాతావరణ సంబంధిత అంశాలపై వినూత్నమైన ప్రదర్శనలు రూపొందించి తమ ప్రతిభా నైపుణ్యాలను చాటుకున్నారు. విద్యార్థుల అద్భుత ప్రయోగాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉత్తమ సైన్స్ ప్రదర్శనలు చేసిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మురళి, రషీద్, నరేష్, శ్రీనివాస్, ప్రవీణ్, జానకి, ఉమారాణీ, మహాలక్ష్మీ, లావణ్య, వినోద, ఫారియా, పూనమ్, విజయలక్ష్మి శ్రావణి, మమత, మానస, కరుణ తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణకార సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

## జిల్లా కోశాధికారి తంగళ్ళపల్లి గిరిధరాచారి

**రామన్నపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
తమిళనాడు తరహాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకార సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని స్వర్ణకార సంఘం మండల ఇన్చా ర్జ్, జిల్లా కోశాధికారి తంగళ్ళపల్లి గిరిధరాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక స్వర్ణకార సంఘం భవనములో మండల అధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి స్వర్ణకారునికి పెన్షన్ మంజూరు చేయాలని, నిరుపేదలైన స్వర్ణకారులకు ఇందిరమ్మ ఇండ్లలో మొదటిసారి అవకాశం కల్పించాలన్నారు. స్థానిక స్వర్ణకారుల వద్దనే పుస్తే,మెట్టెలు,వొంకు చేయించుకునే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలని, జువెలరీ షాపులలో అమ్మకుండా చట్టం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కాన్జోజు శ్రీనివాసాచారి,శ్రీ రామోజు నరసింహాచారి, కాన్జోజు పాండురంగా చారి,చోల్లేటి ప్రభాకరాచారి,ఆకవారపు ఉదయ్ కుమార్ చారి,అక్కినపల్లి ఉపేంద్రచారి,కాన్జోజు వెంకటాచారి,కాన్జోజు సైదుల్ చారి,కూరెళ్ళ రామకృష్ణ చారి, నాందేవ్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రివర్గంలో ఇద్దరు మాదిగలకు అవకాశం కల్పించాలి

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి



**రామన్నపేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో ఇద్దరు మాదిగలకు మంత్రులుగా సీఎం రేవంత్ రెడ్డి అవకాశం కల్పించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి మాదిగ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో 32 లక్షలు జనాభా ఉన్న మాదిగలకు మంత్రివర్గంలో రెండు మంత్రి పదవులు అవకాశం కల్పించి, రాబోయే ఎమ్మెల్యేల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరు మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్సీలకు అవకాశం కల్పించాలని కోరారు. గత 30 సంవత్సరాల నుంచి ఎమ్మార్పీఎస్ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పై కొంతమంది చెంచాలు వారి సంఘాలను అడ్డుపెట్టుకొని విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు వర్గీకరణ కోసం అసువులు బాసిన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాన్ని మార్చి 1న అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

### ఊరికో కోడి ఇంటికో ఈకలాగా

# కాంగ్రెస్ పాలన

**హామీ ఇచ్చిన పథకాలను వెంటనే అమలు చేయాలి**

**ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రజాపాలన**

**సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ములకలపల్లి రాములు**



**కోదాడ,జనంసాక్షి:**
ఊరుకొక కోడి ఇంటికొక ఈ క లాగా కాంగ్రెస్ పాలన ఉందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ములకలపల్లి రాములు అన్నారు. శుక్రవారం అనంతగిరి మండల కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం జుట్టుకొండ వీరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాములు మాట్లాడుతూ...ప్రజా పాలన పేరుతో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించటం సరైంది కాదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికలో ప్రకటించిన పథకాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు . రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13 మాసాలు పూర్తయినప్పటికీ ప్రభుత్వం ప్రకటించిన ఏ ఒక్క వాగ్దానం అమలు జరగలేదని వారు విమర్శించారు. ప్రజా పాలన పేరుతో ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా కూలీలకు ఆత్మీయ భరోసా ఇలాంటి పథకాలు ప్రకటించి నేటికీ అమలు జరగలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు వెంటనే అమలు జరపాలని అన్నారు. జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు వేసిన పంట పొలాలు ఎండిపోతున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోవటం లేదని, కూలీలకు ఉపాధి పథకం వెంటనే ప్రారంభించి వలసలు నివారించాలని డిమాండ్ చేశారు . ఈ యొక్క సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ మండల కమిటీ సభ్యులు సాదే కోటేశ్వరరావు కొండ మడుగుల వెంకటేశ్వర్లు వెంపటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టైలర్స్ డే

**నేరేడుచర్ల (జనంసాక్షి):**
టైలర్స్ డే సందర్భంగా నేరేడుచర్ల మండల ఓనర్స్ యూనియన్ అధ్యక్షతన కుట్టు మిషన్ కనిపెట్టిన విలియమ్స్హట్ కి పూలమాల వేసి జెండా ఆవిష్కరించిన టైలర్స్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడు సికేరా టైలర్ ఎస్.కె చాంద్ పాషా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లేబర్ కార్డు ని వినియోగించుకోవాలని.ప్రతి ఒక్క టైలర్ కి ప్రభుత్వం తరఫు నుంచి సబ్సిడీ మీద లోన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ కొంతమంది సీనియర్ టైలర్స్ కి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో టైలర్స్ ఓనర్స్,ఎస్ ఎస్ టైలర్, శ్రీనివాస చారి,శ్రీ సాయి టైలర్ పిల్లలమర్రి పుల్లారావు,మాక్స్ టైలర్ ఎస్కే లతీఫ్,విమల్, టైలర్ రాజేష్,జె ఎస్ టైలర్, జోసెఫ, ఆనంద్,టైలర్ ఆనంద్,సీనియర్స్ టైలర్స్ ఎస్కే బషీర్,ఎస్ కే సైదులు,రాపోలు శంకర్,ఎస్కే మైబెల్లి, కాల ప్రసాద్,వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్, కార్యదర్శి బత్తిని అంజయ్య, ఎర్రమాద సైదులు,లక్ష్మయ్య,కీర్తి వెంకటేశ్వర్లు,ఎస్ కే బాల సైదా, చిట్టిప్రోలు శీను, శ్రీనివాస చారి, కొండ బాలకృష్ణ, నామని రవి, రఫీ, మీరా,రెబ్బ సత్యనారాయణ, గంజి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలి..

## మండల విద్యుత్ అధికారి అబ్దుల్లా హబీబ్

**మిర్యాలగూడ ,ఫిబ్రవరి 28 (జనం సాక్షి)**
విద్యుత్ అంతరాయానికి వినియోగదారుల సహకరించాలని మండల విద్యుత్ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు. శనివారం నాడు తిమ్మాపురం సబ్ స్టేషన్ పరిధిలోగల అన్ని గ్రామాలకి ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు కరెంటు అంతరాయం ఉంటుందని, ఎందుకనగా అడవిదేవులపల్లి ఫీడర్ కింద లైన్ వర్క్ చేస్తున్నారని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని తెలియజేశారు.

# ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతగానో ఉపయోగపడుతుంది

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**
ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. పట్టణంలోని రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం నందు సుమన్ షోటోఖాన్ కరాటే అకాడమి ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్స్ , సర్టిఫికేట్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని హీరో సుమన్ కరాటే నేర్చుకున్న విద్యార్థులకు బెల్ట్స్ మరియు సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కరాటే శిక్షణ ద్వారా మనలో ఆత్మస్థైర్యం పెరగడంతో పాటు శారీరకంగా మానసకంగా చాలా చురుకుగా ఉంటారని అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లకు కరాటే శిక్షణ ఇవ్వడం ద్వారా వారి ఆత్మరక్షణ కోసం బాగా సహాయపడుతుందని అన్నారు. ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న మాస్టర్స్ కి ఈ కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,బీఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు..



# మార్చి 2న ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి యోగా పోటీలు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి యోగా పోటీలను మార్చి 2న జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు యోగ గురువు చాడ పాపిరెడ్డి తెలిపారు. శుక్రవారం సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో యోగ పోటీల గురించి సాధకులతో కలిసి మాట్లాడారు. జిల్లా కేంద్రంలో మొట్టమొదటిసారిగా ఉమ్మడి జిల్లా స్థాయి యోగా పోటీలు నిర్వహిస్తున్నందున యోగా సాధకులు, అభిమానులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆసక్తి గలవారు సంప్రదించాలని తెలిపారు. యోగ పోటీల్లో 8 నుండి 60 సంవత్సరాల పైబడిన మహిళలు, పురుషులు పాల్గొనవచ్చని తెలిపారు. పాల్గొని అభ్యర్థుల వయస్సు గ్రూపుల



వారీగా యోగా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా సర్టిఫికెట్ ఇవ్వబడుతుందన్నారు. ముఖ్య అతిథులుగా సూర్యాపేట డిఎస్పి రవి, సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండీ మీలా మహదేవ్, ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా కోఆర్డినేటర్ బి.రామకృష్ణ, బ్రాహ్మణ కళ్యాణ మండపం అధ్యక్షులు చకిలం రాజేశ్వరరావు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యోగ సాధకులు భాస్కరాచారి, సంత్ నిరంకార సంస్థ అధ్యక్షురాలు కడారి సరళ, వి.లింగయ్య, గోరంట్ల శ్రీనివాస్, కట్ట మమత ,సుధాకర్, సిహెచ్.సుజాత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జీవధ్వజ పునర్ ప్రతిష్ట మహోత్సవాలు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని సంతోషిమాత దేవాలయంలో నేటి నుంచి మూడు రోజుల పాటు త్రయాహ్నిక దీక్షగా జీవ ధ్వజ పునర్ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు చేశారు. దేవాలయంను నూతన రంగుల పాటు, విద్యుత్ అలంకరణలతో విరజిల్లుతుంది. వేద పండితులు దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ, సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. నేటి ఉదయం 11 గంటలకు కలశస్థాపన, గణపతి పూజ, స్వస్తివాచనం, గోపూజ పంచగవ్యప్రాసన, దీపారాధన, రక్షాబంధనం, దీక్ష కంకణ, వస్త్రధారణ వాస్తు, నవగ్రహ, క్షేత్రపాలక పూజలతో పాటు అగ్ని ప్రతిష్ట, వాస్తు హెూమం, నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు మంటప ఆవాహన, దేవతల పూజలు, మూలమంత్ర జపహెూమంతో పాటు జీవధ్వజముకు జలాధివాసం నిర్వహించనున్నారు. మార్చి 2 ఆదివారం ఉదయం ప్రాతంకాలిక పూజలతో పాటు సాయంత్రం 6 గంటలకు జీవధ్వజముకు ధాన్యా దివాసం, ఫల, పుష్ప, శయ్యది వాస కార్యక్ర మములు నిర్వహించ నున్నారు.



మార్చి 3న సోమవారం ఉదయం 10 గంటలకు రేవతి నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామిజీచే జీవధ్వజ యంత్ర ప్రతిష్టా మహోత్సవం నిర్వహించనున్నారు. ప్రతిష్ట సందర్భంగా జీవధ్వజ యంత్ర స్థాపన, బింబస్థాపన, కళాన్యాసం, కళహెూమం, దృష్టి దేను దర్శనం, మహా పూర్ణాహుతి, కలశోద్వాసన మహదాశిర్వచనములు, తీర్థ ప్రసాద వినియోగం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. జీవధ్వజ పునర్ ప్రతిష్ట సందర్భంగా భక్తులు తమ ఇంటి ఆడపడుచులను ఆహ్వానించి నూతన వస్త్రములతో పండుగ వాతావరణంలో ఈ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొనాలని దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్ తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని కోరారు.

# మీ సేవల్లో విజిలెన్స్ తనిఖీలు..

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 28:(జనం సాక్షి)**
తెలంగాణ స్టేట్ టెక్నికల్ సర్వీసెస్ ( టీజీఎస్టీఎస్) ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా మీ సేవల్లో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. దీనిలో భాగంగా వరంగల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తమ పరిధిలోని ఖమ్మం జిల్లాలో శుక్రవారం సోదాలు నిర్వహించారు. ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరి మీసేవ కేంద్రంలో తనిఖీలు చేశారు. తహశీల్దారు రాంప్రసాద్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ క్రాంతి సమక్షంలో మీసేవ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. వివిధ ధ్రువీకరణ పత్రాలు, రిజిస్ట్రేషన్లకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలే అమలవుతున్నాయా? లేక అధికంగా వసూలు చేస్తున్నారా..? మీసేవ కేంద్రాల నుంచి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం సకాలంలో జమ అవుతుందా..? లేదా..?, రికార్డుల నిర్వహణ తీరు ఎలా ఉంది? అనే అంశాలపై ఆరా తీశారు. ఏ మీసేవ కేంద్రంలోనైనా ప్రభుత్వం నిర్ధారించిన ధరల కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ సర్వీసెస్ కు ఎంత ఫీజు వసూలు చేయాలో మీసేవ కేంద్రాల్లో డిస్ ప్లే చేయాలని విజిలెన్స్ అధికారులు సూచించారు. వీటిలో ఏ నిబంధనను ఉల్లంఘించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.



## కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండ గా నిలుస్తాం

**సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్**

**చింతకాని , ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**
46వ డివిజన్ దయ్యాల శ్రీనివాస్ ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లో చికిత్స పొందుతూ మరణించిన విషయం తెలుసుకున్న సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ కుటుంబ సభ్యుల పరి స్థితి నీ గమనించి జరగబోయే మరణా నంతర కార్యక్రమాలకు తన వంతు సాయంగా కుటుంబ సభ్యులకు బియ్యం అం దించి, కుటుంబ సభ్యులను ఓదార్చుతూ దయ్యాల శ్రీనివాస్ మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా కొనసాగుతూ ఇతర పార్టీల నేతలు ఎన్ని , ప్రలోభాలు పెట్టినా కాంగ్రెస్ జెండా ను విడవని కార్యకర్త అని, అటువంటి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపున ఒక కార్యకర్తగా ఎల్లప్పుడూ అండగా ఉంటా నని మీరు అధైర్యపడవలసిన పనిలేదని బాణాల అన్నారు.





## ఘనంగా పదవీ విరమణ సన్మానం

**ఆత్మకూరు (యస్ ) ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయంగా పనిచేస్తున్న నాగిరెడ్డి దుర్గా ప్రసాద్ రెడ్డి పదవీ విరమణ సన్మానాన్ని శుక్రవారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ రెడ్డి దంపతు లను పాఠశాల సిబ్బంది వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతి నిధులు విద్యార్థులు శాలువలు, పూలదండలు, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రవణ్ కుమార్ ఎంఈఓ ధారాసింగ్ ఉపాధ్యా యులు, ఊర్మిళ, మల్లారెడ్డి, సుదర్శన్ రెడ్డి, చంద్రశేఖర్, అన్నపూర్ణ చారి, రమేష్, శిరీష, రామచంద్రయ్య, మల్లేశ్వరి, యాదమ్మ,, రఘు, శ్రీదేవి, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్

**పెన్ పహాడ్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**
మండల పరిధిలోని అనంతారం గ్రామ శివారు లోని ఆవుల చెరువు వద్ద పేటక ఆడుతున్న అనంతారం గ్రామానికి చెందిన నలుగురిని సింగరెడ్డి పాలెం గ్రామానికి చెందిన ఒక్కరిని పేకాట అడుతున్నారని విశ్వసనీయ సమాచారం రావడంతో పెన్ పహాడ్ ఎస్ ఐ కస్తల గోపి కృష్ణ పోలీస్ సిబ్బందితో శుక్రవారం సాయంత్రం దాడులు నిర్వహించారు దాడి లో పేకాట ఆడుతున్న 5 గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 5000 రూపాయల నగదు ఐదు మోటార్ సైకిళ్లను ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. ఈ మేరకు నిందితులైన ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ కాస్తా ల గోపి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**పిల్లలందరూ తమ హక్కులను కాపాడుకోవాలి**

**రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు పానుగోటిఅంజన్ రావు**



**మర్రిగూడ, ఫిబ్రవరి 28,( జనంసాక్షి):**
అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు,పిల్లల తల్లులు అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు పొనుగోటిఅంజన్ రావు కోరారు. శుక్రవారం నల్లగొండ జిల్లా, మర్రిగూడ మండలం,దామర భీమనపల్లి హైస్కూల్, ప్రైమరీ స్కూల్ అంగన్వాడీ కేంద్రాలను సందర్శించినారు, ఈ సందర్భంగా అంజన్ రావు మాట్లాడుతూ పిల్లలందరూ తమ హక్కులను కాపాడుకుంటూ వాటిని సాధించే దిశగా ఇష్టంతో చదువుకోవాలని క్రమశిక్షణతో కలిగి ఉండాలని సూచించారు , గర్భిణీ బాలింతలు పిల్లల తల్లులు అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి చైర్మన్ చింత కృష్ణ ,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి , జిల్లా ప్రొటెక్షన్ ఆఫీసరు గణేష్, మరియు సీడీపీఓ సక్కుబాయ్ ,మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీనివాస్ , సూపర్వైజర్ యశోద గారు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు అండగా బిఆర్ఎస్.. ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన లింగాల



ముదిగొండ, (జనంసాక్షి):
మండల పరిధిలోని వనవారికిస్తాపురం గ్రామానికి చెందిన...%ూఖ% మీరా సాహెబ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా పార్టీలో సభ్యత్వం నమోదు చేసుకోగా కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ 2,00,000/ రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్ వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమలరాజు అందజేశారు.

**తెలంగాణ రైతు గుండె చప్పుడు క్యాలెండర్ ఆవిష్కరించిన లింగాల**

తెలంగాణ రైతు గుండె చప్పుడు క్యాలెండర్ను జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ లింగాల కమరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్రం మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ ప్రస్తుత రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడేందుకు రైతులు సమస్యలను తరుపున గొంతెత్తేందుకు ఈ నూతన క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

**మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ ను పరామర్శించిన: లింగాల**

మండల పరిధిలోని మేడేపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి ఫ్యామిలీ నాగమణి ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం విదితమే. ఈ సందర్భంగా హరిప్రసాద్ స్వగ్రామైన మేడిపల్లిలో తన నివాసానికి వెళ్లి తనని పరామర్శించి మాట్లాడారు. లింగాల వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకట్, పోట్ల ప్రసాద్, మందారపు ఎర్ర వెంకన్న, బీసీ సెల్ అధ్యక్షులు తోట ధర్మారావు, బత్తుల వెంకటావు,పడిశాల భద్ర య్య నాగేశ్వరరావు, నాగయ్య, పచ్చ సీతారామ య్య, బాబు, గురుమూర్తి, . తదితరులు ఉన్నారు.



## అంగరంగ వైభవంగా బాలసుబ్రమణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

**కల్లూరు ఫిబ్రవరి 28(జనంసాక్షి)**
కల్లూరు మండలం- పెద్ద కోరుకొండి గ్రామంలో శ్రీ బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్ర ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం వేద పండితుల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా అంగరంగ వైభవంగా శుక్రవారం జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు .ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పండితుల ఆశీర్వాదం తీసుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు సంతాన వేణుగోపాల స్వామి ఆలయం చైర్మన్ దారా రంగ కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఏనుగు సత్యంబాబు, మచ్చావెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మర్సకట్ల బాలశౌరి, వేమిరెడ్డి వెంకటరెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అమ్మవారి శాంతి కళ్యాణం

### శాంతి సౌభాగ్యం సుఖసంతోషాల కోసం ఈ కళ్యాణం

### ఘనంగా అమ్మవారి 17 వ వార్షిక బ్రహ్మోత్సవాలు



**మణుగూరు, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):**
ఐశ్వర్యం, సౌభాగ్యం, కుటుంబ సమృద్ధి కోసం అమ్మవారి శాంతి కళ్యాణం నిర్వహిస్తారనీ అర్చకులు అక్కినేపల్లి ప్రదీప్ శాస్త్రి అన్నారు. శుక్రవారం శ్రీశ్రీశ్రీ పంచముఖ వేదగాయత్రి మాత అమ్మవారి ఆలయంలో 17 వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శాంతి కల్యాణ మహెూత్సవం పల్లకి సేవ ను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అమ్మవారి శాంతి కళ్యాణం హిందూ సంప్రదాయంలో ఒక పవిత్రమైన ఉత్సవం. ఈ కళ్యాణాన్ని ప్రధానంగా శాంతి, ఐశ్వర్యం, సౌభాగ్యం, కుటుంబ సమృద్ధి కోసం నిర్వహిస్తారు. కుటుంబంలో శాంతి, ఆనందం, సుఖసంతోషాలు పెరుగుతాయని నమ్మకం. కొన్ని జాతక దోషాలు, కులదైవ ధోషాలు, లేదా ఇతర గ్రహదోషాల నివారణ కోసం ఈ కళ్యాణాన్ని నిర్వహిస్తారు సంతాన భాగ్యం లేనివారు, పిల్లలు ఆరోగ్యంగా ధర్మబద్ధంగా పెరగాలని కోరుకునే వారు వివాహం ఆలస్యం అవుతున్నవారు, మంచి వరుడు/వధువు లభించాలని ఈ కళ్యాణాన్ని చేస్తారు. అమ్మవారి కృప పొందేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.కార్యక్రమంలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

# ఎర్రగుంట లో మెగా హెల్త్ క్యాంప్



**అన్నపురెడ్డిపల్లి (చంద్రుగొండ) ఫిబ్రవరి 28 , (జనం సాక్షి):**
అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట లో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ప్రాంతీయ సర్వేజనా ఆసుపత్రికి చెందిన సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్ లో హెచ్ఐవి ఎయిడ్స్, సిఫిలిస్, టిబి, హెపటైటిస్ ,బి ఎం సి, బి పి ,షుగర్ ,జనరల్ టెస్టులు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తన్మయి, డాక్టర్ ప్రియాంక హాజరుగా ల్యాబ్ టెక్నీషియన్ ప్రవీణ్ బాబు ఐ సి టి సి కౌన్సిలర్ శ్రీనివాస్, సంపూర్ణ సురక్ష మేనేజర్ ప్రియాంక, ఆర్గనైజింగ్ ప్రమీల, కృష్ణవేణి ,ఏఎన్ఎం ప్రేమలత ,ఫార్మసిస్ట్, ఆశా వర్కర్లు ,హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ డ్రైవర్ మృతి

**టేకులపల్లి, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):**
ట్రాక్టర్ పై నుండి ప్రమాదవశాత్తు జారిపడి అదే ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి కోయగూడెంలో జరిగింది. టేకులపల్లి పోలీసులు కథనం ప్రకారం... మండలంలోని మద్రాస్ తండా కి చెందిన మూతి ముక్తేష్ (38) కోయగూడెం గ్రామానికి చెందిన తుమ్మేటి ఉపేందర్ అనే రైతు మిర్చి కోటకు వెళ్లిన కూలీలను ట్రాక్టర్ మీద మద్రాసు తండాకు తీసుకు వెళు తుండగా కోయగూడెంలో ఈ ఘటన జరిగింది. కూలీలు తీసుకు వెళ్తుండగా ట్రాక్టర్ నడుపుతూ మంచినీళ్ల బాటిల్ తీసుకునే క్రమంలో ట్రాక్టర్ పై నుండి జారిపడ్డాడు. వాడటంతో అతనిపై ట్రాక్టర్ టైర్ ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అదే ట్రాక్టర్ పై వెళ్తున్న వలస కూలీలు ట్రాక్టర్ పై నుండి దూకి ప్రాణాలు రక్షించుకోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సంఘటన స్థలానికి టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ చేరుకొని పరిశీలించారు. మృతునికి భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. టేకులపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కష్టపడి పనిచేస్తే లక్ష్యాన్ని చేరుకోగలం

112 లక్షల 13 వేల 595 టన్నులు ఉత్పత్తి అనగా 97 శాతం సాధించడం జరిగింది. ఫిబ్రవరి నెలలో 11 లక్షల 79 వేల 815 టన్నుల బొగ్గు రవాణా అలాగే ఏప్రిల్ నుండి జనవరి వరకు ప్రోగ్రెస్సివ్ గా 106 లక్షల 19 వేల 915 టన్నులు రవాణా చేయడం జరిగిందన్నారు. ఫిబ్రవరి నెలలో ఓవర్ బర్డెన్ డిపార్ట్ మెంటల్ గా 14 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 97 శాతం తో 13 లక్షల 53 వేల క్యూబిక్ మీటర్లు తీయటం జరిగింది. అలాగే ఏప్రిల్, నుండి ఫిబ్రవరి వరకు ప్రోగ్రెస్సివ్ గా 154.50 లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 127 లక్షల 94 వేల క్యూబిక్ మీటర్లు అనగా 83 శాతం ఓబి వెలికి తీయడం జరిగిందనీ తెలిపారు.పదవి విరమణ,మెడికల్ ఉద్యోగులకు, పెన్షన్, గ్రాడ్యుయుటి,నూతన చేరికలు, మెరిట్ స్కాలర్షిప్ తదితర అంశాలకు సంబంధించిన చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా తగిన చర్యలు తీసుకుంటూ వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకునేలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో , ఏజీఎం సివిల్ డి వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ ఎస్ రమేష్ , డీజీఎం(ఐ ఈ) కె వెంకటరావు , డిజిఎం (ఎఫ్ అండ్ఏ ) ఎం అనురాధ , మెడికల్ సూపరింటెండెంట్ శేషగిరిరావు ఏరియా సెక్యూరిటి అధికారి కె శ్రీనివాస్ , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

### ఒడ్డుగూడెం'లో ముందుకు వచ్చిన యువత



**టేకులపల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):**
పాఠశాలల్లో విద్యార్థులు చదువులో, క్రీడల్లో రాణించా లంటే ముఖ్యంగా పాఠశాలలో డిసిప్లిన్, పరిశుభ్రత తప్పనిసరిగా ఉండాలి. అలాంటి వాతావరణంలోనే పిల్లలు ముందుకు వెళ్తారు. అలాంటి వాతావరణం కోసం ఓ పాఠశాలలో ఆ గ్రామంలోని యువకులు చీపుర్లు చేతబట్టి ఆ గ్రామంలోని పాఠశాలను, అంగనవాడి కేంద్రాన్ని పరిశు భ్రపరిచారు. వివరాల్లోకి వెళ్తే టేకులపల్లి మండలంలోని కొప్పురాయి గ్రామ పంచాయితీ పరిధిలోగల ఒడ్డుగూడెం గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి కేంద్రాన్ని ఆ గ్రామానికి చెందిన భూక్య వెంకటేష్, చింత కళ్యాణ్ లతో పాటు మరి కొంతమంది యువకులు కలిసి శు క్రవారం సందర్శించారు. ఉపాధ్యాయులను సంప్రదించి అందరం కలిసి కలిసికట్టుగా పాఠశాలను పరిశుభ్రపరుద్దామని నడుం బిగించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మొక్కటి వెంకట రామయ్య, పూణెం నాగేశ్వరరావు లు విద్యార్థులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక అవగాహన కల్పించారు. విద్యార్థి దశ నుండే పరిశుభ్రతకు, డిసిప్లిన్ కు అలవాటు పడాలని, అందుకు ఇంటి వద్ద తల్లిదండ్రులు, పాఠశాలలో గురువులు నేర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ సంజీవ, గ్రామస్తులు పాల్గొన్నారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానము చేశారు.

# యాసంగి ధాన్యం కొనుగోలలో మిల్లర్స్ రైతులకు అండగా ఉండాలి

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**





పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నందు శుక్రవారం నాడు రైస్ మిల్స్ ఓనర్స్ తో యాసంగి రబీ ధాన్యం కొనుగోలుపై నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న యాసంగి రబీ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ప్రతీ ఒక్క రైస్ మిల్లర్ ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. అలాగే ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గతంలో జరిగిన పొరపాట్లను మరలా జరగకుండా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, రైస్ మిల్స్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

### నిత్యజీవితంలో మనలో భాగంగా సైన్స్: ఎంఏ వాజీదు

# ఘనంగా సైన్స్ దినోత్సవం

**చంద్రుగొండ ,ఫిబ్రవరి 28( జనం సాక్షి):**
నిత్యజీవితంలో మనలో భాగంగా సైన్సు మన వెంటే ఉంటుందని విద్యార్థులు తమ సృజనాత్మకకు పదును పెట్టి అనేక ప్రయోగాలు చేయాలని జిల్లా పరిషత్ చంద్రుగొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఏ వాజిద్ సూచించారు. జాతీయ దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తమ ప్రతిభ పాట వాళ్లకు పదును పెట్టి అనేక ప్రాజెక్టులను ప్రదర్శించారు. అనంతరం వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఆనంద ఉత్సాహాల మధ్య సైన్స్ దినోత్సవాన్ని ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు రాజశ్రీ ,సతీష్ ,అనితా బేబీ, బేబీ రాణి ,ఇందిరా రాణి, తోపాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# విఎం బంజర్లో ఘనంగా టైలర్స్ డే

## దర్జీల సంక్షేమానికి ప్రభుత్వా లు కృషి చేయాలి

పెనుబల్లి, ఫిబ్రవరి 28 (జనం సాక్షి )




పెనుబల్లి మండల కేంద్రంలో వి ఎం బంజర్ రింగ్ సెంటర్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో టైలర్స్ డే కార్యక్రమం తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు, టైలర్స్ మండల అధ్యక్షుడు ఎస్ కే బాజీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు గాయం తిరుపతి రావు మాట్లాడుతూ రెడీమేడ్ దుస్తులతో టైలరింగ్ కు గిరాకీ తగ్గిందని రోజుకు 300 సంపాదిస్తారని టైలరింగ్ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ఎలాంటి కృషి చేయడం లేదని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు, బ్యాంకు రుణాలు అందిస్తే టైలరింగ్ రంగం రాబోయే రోజుల్లో కొంత మెరుగ్గా ఉంటుందని టైలర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు, రెడీమేడ్ రాకతో ఉపాధి కోల్పోయిన టైలర్స్ కి ప్రభుత్వ పాఠశాల, హాస్పిటల్లో ఇతర ప్రభుత్వ రంగాల్లో యూనిఫామ్ వంటి పనులు టైలర్స్ కి ఇచ్చేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు,కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం టైలర్స్ కి ఉపాధి కల్పించడంలో సరైన ఆలోచన చేయాలన్నారు, టైలర్స్ కు ఉచితంగా కరెంటు హెల్త్ కార్డు కుట్టు మిషన్లు అందించి వారి కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, టైలరింగ్ చాలామంది మహిళలు స్వయం ఉపాధిగా మలుచుకుంటున్నారని, టైలర్స్ కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, నివాస స్థలాలతో పాటు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు, ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల కార్యదర్శి మిట్టపల్లి నాగమణి ,బాజీ, నాగేశ్వరరావు ,స్వర్గం సత్యనారాయణ ,ఎస్కే అబ్దుల్, బుర్రి వెంకటేశ్వరరావు, జానీ ,గౌస్, అబ్దుల్ గఫూర్, బాలకృష్ణ, సుబ్బారావు, తడికమల చిరంజీవి ,ఖండేసత్యం తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ డే లో విద్యార్థి వినూత్న ప్రదర్శన

- ◆ఫ్యాన్ రెగ్యులేటర్ తో బల్బ్ ఆపరేటింగ్
- ◆ విద్యుత్తు అదా అవుతుందని తెలుపుతున్న విద్యార్థి శణ్వీక

**మణుగూరు, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):**



విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి పాఠశాలలో సైన్స్ ఫేర్ నిర్వహిస్తారనీ ప్రధానోపాధ్యాయులు అన్నారు. సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఫేర్ లో ఓ విద్యార్థిని ప్రదర్శన వినూత్నంగా అందరిని అకట్టుకుంది. బల్బుకు ఫ్యాన్ రెగ్యులేటర్ ను ఏర్పాటు చేసి వినూత్న ప్రయత్నం చేసింది. శ్రీ సత్య భాస్కర-మాంటిస్సోరిలో పాఠశాలలో శుక్రవారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైన్స్ ఫేర్ నిర్వహించారు. 4వ తరగతి విద్యార్థిని శణ్వీక చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బల్బుల వినియోగంలో విద్యుత్తు ఆదా పై చేసిన ప్రయోగం అందరకి అవగాహన కల్పించింది. ఫ్యాన్ స్పీడ్ పెంచుకునేందుకు ఉపయోగించే రెగ్యులేటర్ సహయంతో బల్బుల కూడా వినియోగించుకొవచ్చని ప్రయోగంలో ప్రదర్శించింది. బల్బులో కూడా ఎంత మేరకు లైటింగ్ ఎంచుకొవాలో విద్యుత్తు వినియోగం ఏ విధంగా చేసుకొవచ్చో వివరించింది.



# ఆక్స్ఫర్డ్ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే

**నల్గొండ డెస్క్ ఫిబ్రవరి 28(జనంసాక్షి)**
జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో శుక్రవారం సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. అనేక రకాలైన సైన్స్ విజ్ఞాన ప్రయోగాలను విద్యార్థులు ఈ సందర్భంగా ప్రదర్శించారు. సామాన్య, భౌతిక, రసాయన, జీవ, సాంఘీక శాస్త్రాలలో విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలు చూపరులను ఆకట్టుకున్నాయి. చక్కటి ప్రయోగాలు చేసిన విద్యార్థులను, విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రిన్సిపల్ పెద్ది నరేందర్ అభినందించారు. అంతకు ముందు భారత శాస్త్రవేత్త సి.వి. రామన్ చిత్రపటానికి పూల మాలను వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పెద్ది పద్మ, డి స్వప్న, ఎస్ జ్యోతి, ఆసియా, నమ్ముల ఆనంద కుమార్, బి శ్రీనివాస్ రెడ్డి, బి కన్నయ్య, శమీమున్నీసా బేగం, ఎం ధనలక్ష్మి, పి స్వాతి, పి రమాదేవి, ఎన్ మాధవి, జుబేదా, కే మౌనిక, సీహెచ్ ప్రసన్న, ఎస్ కీర్తి, జే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సైన్స్ డే

## విద్యార్థులు వివిధ ప్రయోగలు ప్రాజెక్టులు తయారీ





**నల్గొండ డెస్క్ ఫిబ్రవరి 28(జనంసాక్షి)**
జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా చిట్యాల,గుండ్రంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరెగూడెం గ్రామంలో ఎంపీయుపిఎస్ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాలలో శాస్త్రవేత్త సివి రామన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు జి మాధవి,ఆరెడ్ల వెంకట్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని శాస్త్రవేత్త సివి రామన్ లాగా భవిష్యత్తులో విద్యార్థులు కూడా శాస్త్రవేత్తలు కావాలని కోరారు సవాళ్లకు పరిష్కారం చూసే దిశలో విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాల ప్రాజెక్టుల ను పలువురు ప్రశంసించారు. విద్యార్థులు శాస్త్రవేత్తల కృషిని కొనియాడారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి మధుమతి,చిలక రాజు శ్రీనివాస్, ఏ పద్మజ,కోనమ్ శ్రీనివాస్,ఏ కవిత నేలపట్ల సైదులు,సిహెచ్ ప్రసన్న,జి శైలజ,జి మంజుల,సిహెచ్ శంకరయ్య,ఎండి సాదిక్ ఎం జానకి, గుండ్రంపల్లి పాఠశాల ఉపాధ్యాయులు ఎం అండాలు వెంకట్ రావు,అఫ్జల్ షరీఫ్,రామ్ రెడ్డి,వెంకటరమణ,రేణుక, ఆరెగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రేవతి ఉపాధ్యాయులు పి సుధాకర్ రెడ్డి,బి అరుణ,ఎన్ రజిత వాలంటరీస్ బి మహేశ్వరి,ఏ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

ఖమ్మం, (జనం సాక్షి) :
ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవాన్ని త్రివేణి పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అనేక రకాలైన ప్రాజెక్టు నమూనాలను తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు. సహజ నీటి శుద్ధి పద్ధతులు, కృత్రిమ అవయవాల నిర్మాణం రోబోటిక్ ఇంజనీరింగ్ టెక్నిక్స్ ఆహార పదార్థాల కల్తీ నివారణ శరీర అవయవాల పనితీరును తెలిపే మోడల్స్ ఇంకా అనేక రకాలైన జీవనమునాలను విద్యార్థులు ప్రదర్శించారు. నిన్న నిర్వహించిన త్రివేణి ప్రైమరీ విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిషన్ కి మీ ముఖ్య అతిథిగా జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీ జగదీష్ గారు మరియు కృష్ణవేణి కాలేజీ ఐఐటి కెమిస్ట్రీ ఉపాధ్యాయులు శ్రీ లక్ష్మణ్ గారు పాల్గొని చిన్నారులు చేసిన సైన్స్ నమూనాలను ఆసక్తి గా తిలకించారు. ఈ రోజు త్రివేణి హైస్కూల్ విద్యార్థులు చేసిన నమూనాలను చూడటానికి నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కోఆర్డినేటర్ శ్రీ %జు%. వెంకటేశ్వర్లు గారు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సర్ సివి రామన్ భౌతిక శాస్త్రానికి చేసిన సేవకు గాను వారు పొందిన నోబెల్ బహుమతి ద్వారా ప్రపంచానికి భారతీయ శాస్త్రవేత్తల యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారని ఇప్పుడున్న ఆధునిక వైద్య శాస్త్రానికి సర్ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ అనేటువంటిది ఎంతో ఉపయోగపడుతుందని రోగనిర్ధారణ పరీక్షలలో దీని పాత్ర



గొప్పదని అన్నారు విజ్ఞాన శాస్త్రం మానవుని యొక్క జీవనమని మనిషి జీవితంలోని ప్రతి క్షణం ప్రతి విషయము, విజ్ఞాన శాస్త్రముతో ముడిపడి ఉన్నవని విద్యార్థులు ప్రతి విషయాన్ని ఎందుకు ఏమిటి ఎలా అనే పరిశోధనాత్మక ధోరణిలో నేర్చుకోవాలని అన్నారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రెజోనెన్స్ శ్రీనగర్‌లో ఇంజీనియస్-2025 వేడుకలు






**ఖమ్మం, (జనం సాక్షి) :** స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఇంజీనియస్%-%2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ సెరికల్చర్ యం.వి.మధుసూధన్ , స్కూల్ డైరక్టర్స్ కొండా శ్రీధర్ రావు, కొండా కృష్ణవేణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వారి చేతుల మీదుగా Shubhkamnaye ప్రారంభించారు.

రెజొనెన్స్ శ్రీనగర్ ఇంజీనియస్%-% 2025 లో ముఖ్య అతిథి యం.వి.మధుసూధన్, డిప్యూటి డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్&సెరికల్చర్ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే సైన్స్ పట్ల అవగాహన కలిగి భారతదేశ అభివృద్ధికి దిక్సూచి కావాలని తెలియజేస్తూ సర్ సి.వి.రామన్ గారు భారతదేశ ఖ్యాతిని ఖండాంతరాలకు తీసుకవెళ్ళి 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ చేసి 1930లో భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి అందించాడు. భారత శాస్త్రవేత్తల మేధస్సు అమోఘం అంటూ భారతదేశ ఆవిష్కరణలకు ప్రపంచంలో గొప్ప గౌరవం ఉందంటూ విద్యార్థులను ఫీల్డ్ ట్రిప్స్‌కు తీసుకవెళ్ళి ప్రత్యక్ష అనుభూతిని కల్పించుటకు హార్టికల్చర్&సెరికల్చర్ డిపార్ట్‌మెంట్ తరుపున సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేసారు. మైక్రో, రైన్ ఇరిగేషన్స్‌ను విద్యార్థులు ప్రదర్శించడం అద్భుతంగా ఉందని జాతీయ, రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లలో రెజొనెన్స్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన ఖమ్మం జిల్లాకు ఖ్యాతిని పెంచిందని అంటూ శ్రీనగర్ విద్యార్థులకు విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణలకు గొప్ప వేదికను అందించింది. విద్యార్థులంతా శాస్త్రీయమైన విజ్ఞానాన్ని పొందుతూ బావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరుతూ ఇక్కడికి ఆహ్వానించి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేస్తూ నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు.స్కూల్ డైరెక్టర్ శ్రీ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ వైజ్ఞానిక రంగంలో ఆసియాలో మొదటి నోబెల్ అందుకున్న కాంతిపుంజం, ప్రతిష్టాత్మక భారతరత్న అందుకున్న విజ్ఞాన కెరటం, భారతదేశ విజ్ఞాన యోదుడు సర్ సి.వి.రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన సందర్భంగా 1987 నుంచి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ డే జరుపుకుంటున్నామంటూ, 2025 నేషనల్ సైన్స్ డే థీమ్‌గా ఈ సంవత్సరం "సైన్స్ మరియు ఆవిష్కరణలలో ప్రపంచ నాయకత్వం కోసం భారతీయ యువతకు సాధికారత కల్పించడం" అనే థీమ్‌ను తీసుకుందని ప్రపంచలో అభివృద్ధి చెందుతున్న భారత్ పాత్రను ఇది సూచిస్తుంది అంటూ సైన్స్ అనేది ప్రతి వ్యక్తి జీవితంలో కీలకమైనదని విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు ఆలోచింపజేస్తూ ప్రయోగాత్మకంగా రూజువుచేయుటకు రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ప్రోత్సాహన్ని అందిస్తుందని తెలియజేస్తూ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందిస్తూ ముఖ్యఅతిథికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరికి నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు. స్కూల్ డైరెక్టర్ శ్రీమతి కొండా కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడం కోసం వారిలో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలను వెలిక తీయడం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తామంటూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందిస్తూ అందరికి నేషనల్ సైన్స్ డే శుభాకాంక్షలు తెలియజేసారు.స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ క్విజ్ మరియు సైన్స్ ఫెయిర్‌లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను మరియు సర్టిఫికేట్స్‌లను అందించి వారిని ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# సిద్దార్థ స్కూల్ లో ఘనంగా సైన్స్ డే వేడుకలు

## ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని సిద్దార్థ స్కూల్ నందు జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ లో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సైన్స్, ఇంజనీరింగ్, పర్యావరణం,వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అనంతరం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ లో వందకు పైగా వివిధ రకాల వంటకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్, హెడ్ మాస్టర్ మద్రు హనుమంత రావు మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, సృజనాత్మకత వెలికి తీయడానికి దోహదపడతాయని అన్నారు. తమ పాఠశాలలో 3 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్దులు సైన్స్ ఎగ్జిబిషన్ నందు అనేక వైజ్ఞానిక, సాంకేతిక అంశాలను సందేశాత్మక అంశాలను ప్రదర్శనలో ఉంచినట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్ధి సంఘాల నాయకులు విచ్చేసి విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్నారని చెప్పారు. పాఠశాలలో నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ నందు దాదాపుగా 100 రకాల వెజిటేరియన్ ఆహార పదార్థాలను విద్యార్థులు తమ ఇంటి వద్ద తయారు చేసి తీసుకుని వచ్చారని, అవి ఎంతో రుచికరంగా ఉన్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.






# గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో 'సైన్స్ డే'

**టేకులపల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ప్రముఖ పాఠశాల గ్రావిటీ ప్రీమియర్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని (సైన్స్ దినత్సవం) శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ పాఠశాల వేదికగా నిలిచింది. ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు రకరకాల సైన్స్ కు సంబంధించిన ప్రయోగాలను తయారు చేసి వాటి గురించి తోటి సహచర విద్యార్థులకు వివరించారు. అందులో ముఖ్యంగా చంద్రయాన్, వాల్కనో వాటర్ ప్యూరిఫికేషన్, విండ్ మిల్, ఎల్ఈడి టెలివిజన్ విద్యార్థులను బాగా ఆకర్షితులను చేశాయి. వీటిలో మరికొన్ని మైక్రోస్కోప్, సెన్స్ ఆర్గాన్స్ ,సోలార్ సిస్టం, ఎర్త్ వేక్ ప్రయోగాలు తయారుచేసి తోటి సహచర విద్యార్థులకు పరిచయం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ బోడా పూణ్యా నాయక్ మాట్లాడుతూ ప్రయోగాలు తయారుచేసిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ భావితరాలకు ఉపయోగపడే విధంగా ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బొడ్డుపల్లి బ్రహ్మాచారి,ఉపాధ్యాయులు గంగా, స్వాతి, సంజు, భవాని, లలిత, సరస్వతి,సుశీల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# బాలాజీ హైస్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**కల్లూరు ఫిబ్రవరి 28(జనంసాక్షి):** ప్రముఖ శాస్త్రవేత్త సివి రామన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సైన్సు దినోత్సవాన్ని కల్లూరు లోని బాలాజీ హైస్కూల్ నందు శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాలైన సైన్స్ నమూనాలు తయారుచేసి ప్రదర్శించారు. తయారు చేసిన విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులకు తెలియజేశారు, ఈ సందర్భంగా చంద్రయాన్ 3 నమూనా, బ్లూటూత్ ద్వారా డీజే పనిచేసే విధానం, మురుగు నీటిని పరిశుద్ధపరిచే విధానం, మూత్రపిండాలు పనిచేసే విధానం, సెన్సార్ తో కాలింగ్ బెల్, స్టెతస్కోప్ తయారుచేసి పని విధానం,, అడవుల సంరక్షణ దాని ప్రాముఖ్యత, లావా ఉద్భవించటం, సౌర కుటుంబం, సౌర శక్తి వినియోగం గురించి, పలు రకాల ప్రయోగాలు తయారుచేసి ప్రదర్శించారు, ముందుగా సైన్స్ ఎగ్జిబిషన్ ను పాఠశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ వలసాల బాలాజీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కే నరేంద్ర కుమార్, సైన్స్ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను, వెలికి తీసి నమూనాలను, తయారు చేపించినందుకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా సైన్స్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది.

# గౌతమి హైస్కూల్లో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 28(జనం సాక్షి):** భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని గౌతమి హై స్కూల్లో శుక్రవారం నాడు సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ ఎక్స్పరిమెంట్స్ లో భాగంగా ప్రత్యేక ఆకర్షణగా రోబో, బ్లడ్ సర్కులేటరీ సిస్టం, వాటర్ సైకిల్, అనిమల్ సెల్, యునామి సెల్, ప్లాంట్ సెల్, హెయిర్ పొల్యూషన్, ఫోటోరియస్తేసిస్, న్యూరాన్, సోలార్ సిస్టం, బయోడైవర్సిటీ, నేషనల్ పార్క్ ,స్టైల్ ఆఫ్ లార్వా ,మంకీ గన్, మైక్రోస్కోప్, ఎర్త్ క్వేక్ అలారం, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రావుల జంగయ్య ఉత్తమ సైన్స్ ఎక్స్పరిమెంట్ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు. అనంతరం సైన్స్ టీచర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలి

## ◆ బోయిన లింగయ్య మండల విద్యాశాఖ అధికారి





**తుంగతుర్తి ఫిబ్రవరి 28 (జనంసాక్షి)**
విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి సైన్స్ విజ్ఞానంపై మక్కువ పెంచుకోవాలని మండల విద్యాశాఖ అధికారి బోయిన లింగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులు చేసిన ప్రయోగాలను పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులు చిన్ననాటి నుండి ప్రయోగాత్మకంగా చదువును అలవర్చుకునే విధంగా ఒకరితో ఒకరు చర్చించుకోవాలని అన్నారు ప్రతి మనిషికి జ్ఞానంతో పాటు విజ్ఞానం కూడా చాలా అవసరమని అన్నారు సైన్స్ అనేది ప్రతిరోజు జీవితంలో ఒక భాగం అని అది మానవుడి ని ఆధునిక మానవుడి స్థాయి వరకు తీసుకు వెళ్ళేది సైన్స్ అని అన్నారు రాయి తో రాయి రాపాడించి నిప్పును సృష్టించిన మానవుడి ఆలోచన నేడు అను బాబు తయారీ వరకు చేరిందంటే సైన్సు కారణమని అన్నారు. విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తి పెంచేలా ప్రయోగాలతో విద్యాబోధన జరగాలని అన్నారు. ప్రయోగాల ద్వారా సైన్సును విద్యార్థులు బోధించడం వల్ల విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందని అన్నారు. దీనివల్ల విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ ఏర్పడి భవిష్యత్తులో భావి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి అవకాశం ఉందన్నారు. సైన్స్ పట్ల అభిరుచి ఏర్పడితే విద్యార్థుల్లో మూఢనమ్మకాలు తొలగిపోయి శాస్త్రీయ దృక్పథం పెంపొందించిందని అన్నారు. విద్యార్థులు సైన్స్ డే సందర్భంగా చేసిన సైన్స్ ప్రయోగాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి మల్లయ్య. డైరెక్టర్లు కోట వెంకట గోపాల్. నజీర్. సైన్స్ ఉపాధ్యాయులు ఉమా. లింగమూర్తి. అంబటి రమేష్. సురేష్. సరిత. రాధా. అనిత తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల త్రివేణి హైస్కూల్ లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన పలు రకాల ప్రాజెక్టులను నిర్మించి ప్రదర్శించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు ముత్యాల విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి వారికి పలు విషయాలపై అవగాహన కల్పించారు. పాఠశాల స్థాయి నుండి శాస్త్ర, సాంకేతిక రంగాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఇలాంటి ప్రదర్శనల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాలు బయటికి వస్తాయని అన్నారు. ఈ ప్రదర్శనలను ఆ పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ పి. హరితో పాటు జిల్లా కేంద్రంలోని వివిధ పాఠశాలల మేనేజ్మెంట్ కె. శ్రీనివాసరెడ్డి, వి. అజయ్ కుమార్, కె. సంతోష్, జి. సతీష్, వనిల్ కుమార్, జగన్, కిరణ్ కుమార్, శ్రీనివాస్ చూసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.









# ఆకట్టుకున్న సైన్స్ ఫేర్

**పి.ఏ.పల్లి,ఫిబ్రవరి 28(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి కృష్ణవేణి పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సైన్స్ ఫైర్ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులు తమ పరిజ్ఞానంతో రూపొందించిన ప్రదర్శనలు అబ్బుర పరిచాయి. విద్యార్థులు ప్రదర్శించిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ చంద్రారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లోని విజ్ఞానాన్ని వెలికి తీసేందుకు సైన్స్ ఫేర్ ఉపకరిస్తుందన్నారు. అంతకుముందు సైన్స్ ఫేర్ పాఠశాల కరెస్పాండెంట్ చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఓ లోకసాని రాంరెడ్డి, ఉపాధ్యాయులు సైదిబాబు, నీరజ, శోభారాణి, వెంకట్, ప్రేమ్,మహేష్, కుర్షీద్, నయోమి, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. సైన్స్ డే సందర్భంగా విభిన్న ఆలోచనలతో రకరకాల సైన్స్ ప్రయోగాలు చేయడం అభినందనీయమని అన్నారు. విద్యార్థుల ప్రదర్శించిన ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన డీజీఎం సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ఉన్నత ఆలోచనలను సృజనాత్మకతతో విభిన్నంగా వ్యక్తపరచడానికి సైన్స్ ఎక్స్ పో మంచి అవకాశమని అన్నారు. ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి ఉన్నత స్థాయిని చేరి తల్లిదండ్రులకు,గురువులకు, మంచి పేరు తీసుకువచ్చేలా ఆదర్శంగా ఉండాలని చెప్పారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సతీష్, ఆర్ఐ సుజిత, జోనల్ కో ఆర్డినేటర్ నాగేంద్ర, డీన్ నాగమల్లేశ్వరరావు, ఐపిఎల్ ఇన్చార్జ్ నాగేశ్వరావు, సి బ్యాచ్ ఇన్చార్జ్ మంగిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఘనంగా సైన్స్ డే



**నాగార్జునసాగర్,ఫిబ్రవరి 28(జనంసాక్షి)**
స్థానిక సెయింట్ జోసెఫ్ పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో విద్యార్థులు శాస్త్రీయ, సాంకేతిక కార్యకలాపాలను వివరించడానికి, ప్రాథమిక శాస్త్రాలలో కొన్ని అంశాలను ప్రదర్శించడానికి అనేక శాస్త్రీయ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ లలిత మాట్లాడుతూ ఉదయం 10.00గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం జాతీయ సైన్స్ దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రొఫెసర్ సి.వి. రామన్ నోబెల్ బహుమతిని గెలుచుకోవడానికి దారితీసిన రామన్ ఎఫెక్ట్ యొక్క ఆవిష్కరణను గుర్తుచేస్తూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, సైన్స్ డేలో అన్ని సబ్జెక్టుల నుంచి వివిధ నమూనాలు ప్రదర్శించారని విద్యార్థులు సమాజానికి దిక్సూచిలాఎదగటానికి ఇవి ఉపయోగపడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ మల్లవరపు మత్తిన, సిస్టర్ క్లారా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.